క్లుప్తంగా

120 మందికి నేత్ర పరీక్షలు



కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపికైన వారితో వైద్యులు, గ్రామ పెద్దలు

వజ్రపుకొత్తూరు: వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహిచారు. స్థానిక మాజీ సర్పంచ్ మరడ భాస్కరరావు ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంలో శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రికి చెందిన డాక్టర్ సీహెచ్ మీనాక్షి రోగులకు వైద్య సేవలు అందించారు.75 మందికి కంటి శుక్లాల శస్త్రచికిత్సలు చేస్తున్నట్లు వైద్యులు చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గండేటి జోగారావు, గ్రామ పెద్దలు నీలాపుక్రిష్టారావు, ఉంగ భుజంగరావు, రంది పోలయ్య,ఎం.మల్లేసు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుడి మృతికి సంతాపం



రామారావు(ఫైల్)

కంచిలి: కంచిలి పంచాయతీ పరిధి గొల్లకంచిలి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి శంబాన రామారావు (47) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. మాదిగలకు రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ మాదిగ పోరాట కమిటీ నాయకుడు మంద కృష్ణమాదిగతో కలిసి పోరాటం చేశారు. రామారావు మృతిపై ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇప్పిలి క్రిష్టారావు, స్థానిక సర్పంచ్ లండ లక్ష్మి, నాయకుడు లండ లోకనాథం, ఎంపీటీసీ మాజీ సభ్యుడు లండ కృష్టారావు తదితరులు సంతాపం తెలియజేశారు.

నిరుపేదలకు సాయం



సాయాన్ని అందిస్తున్న వనితాక్లబ్ సభ్యులు

కాశీబుగ్గ: లయన్స్ క్లబ్ ఆఫ్ పలాస కాజు ల్యాండ్ వనిత వారి సహకారంతో పలాసలో నివాసముంటున్న నిరుపేద కుటుంబాలకు సోమవారం ఆర్థికసాయం అందించారు. అధ్యక్షులు తర్లానా శ్వేతకుమారి, కార్యదర్శి మల్లా సంతోషి, కోశాధికారి తూముల గాయత్రి, పూర్వపు అధ్యక్షురాలు మల్లా జయశ్రీ పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం



మామిడిపల్లి మలుపు వద్ద ఆర్అండ్‌బీ రోడ్డు పరిస్థితి

పలాస: పలాస మండలంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పలు ఆర్అండ్‌బీ రోడ్లు ప్రమాదాలకు నిలయంగా ఉన్నాయి. వర్షాలకు చాలా చోట్ల రోడ్లు పాడైపోయాయి. అలాగే పిచ్చి మొక్కలు రోడ్లను కప్పేస్తున్నాయి. మలుపుల వద్ద మరీ ప్రమాదకరంగా ఉన్నాయి. కనీసం జంగిల్ క్లియరెన్స్ కూడా చేయడం లేదు. దీంతో అనేక చోట్ల ప్రయాణికులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. తక్షణమే రోడ్డు మరమ్మతులతో పాటు జంగిల్ క్లియరెన్స్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ఆస్పత్రుల వద్ద నిఘా పెంచాలి

ఆస్పత్రుల వద్ద నిఘా పెంచాల్సిన అవసరం ఉంది. వైద్యులు, సిబ్బంది వారి విధులకు ఎటువంటి ఆటంకం కలిగించకుండా చక్కని వాతావరణం కల్పించాలి. ఆస్పత్రుల వద్ద ఎటువంటి గొడవలు జరగకుండా కఠినంగా చట్టాలు అమలు చేయాలి. ఆస్పత్రుల్లో వివిధ షిఫ్టుల్లో సిబ్బంది విధులు నిర్వహిస్తుంటారు. అలాంటి వారికి భద్రతతోపాటు ఉద్యోగ భరోసా ఉండాలి. వైద్య వృత్తి సేవతో కూడుకున్నది. అటువంటి గౌరవం దక్కాలి.

– డాక్టర్ అన్నెపు సుశీల, స్త్రీ, ప్రసూతి విభాగ వైద్య నిపుణురాలు, ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి, పలాస



తక్షణ చర్యలు ఉండాలి



ఆస్పత్రుల్లో విధులు నిర్వహించే మహిళా వైద్య సిబ్బందిపై జరిగే దాడుల్లో తక్షణ చర్యలు ఉండే విధంగా కఠినతరమైన చట్టం ఉండాలి. సిబ్బంది భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా రాత్రి విధులు నిర్వర్తించే మహిళా సిబ్బందికి పటిష్టమైన భద్రత ఇవ్వాలి.

–హెచ్.అరుంధతి, హెడ్‌నర్స్, జిల్లా ఆస్పత్రి, టెక్కలి.

వానాకాలం జరభద్రం!

- విద్యుత్‌తో పొంచిఉన్న ప్రమాదాలు
- అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు

సోంపేట: వర్షా కాలంలో విద్యుత్ ప్రమాదాలకు అవకాశం ఉంది. ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు కోల్పోవడం, గాయాలుపాలవ్వడం ఖాయం. అందుకే అందరూ అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా రైతులు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

విద్యుత్ స్తంభాలతో జాగ్రత్త

వర్షాకాలంలో స్తంభాలకు కూడా విద్యుత్ ప్రవహించే అవకాశం ఉంటుంది. వ్యవసాయ బోరు బావులు, గ్రామాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను ముట్టుకోకూడదు. ఇళ్లపై నుంచి 11 కేవీ విద్యుత్ వైర్లు ఉంటే వర్షం కురిసే సమయంలో డాబాలపైకి ఎక్కకపోవడమే మంచిది.

ఇంటిలో వాడే గృహోపోకరణాలు విషయంలో కూడా తగు జాగ్రత్తలు పాటించాలి. తడి చేతితో స్విచ్‌లు వేయడం వలన విద్యుదాఘాతానికి గురయ్యే అవకాశం ఉంది. కాబట్టి జాగ్రత్త తీసుకోవాలి. వర్షాలు కురుస్తున్నప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలి. ట్రాన్స్ ఫార్మర్ల సమీపానికి పశువులను మేతకు తీసుకెళ్లకుండా సంబంధిత యజమానులు అప్రమత్తంగా వ్యవహరించాలి.



సోంపేటలో విద్యుత్ సబ్‌స్టేషన్



జింకిభద్రలో విద్యుత్ బోరుబావులు

విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలి

వర్షా కాలంలో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మంటలు రావడం, తీగలు తెగిపోవడం వంటి సంఘటనలు ఎక్కువ చోటుచేసుకుంటాయి. కొన్ని సమయాల్లో రైతులు, స్థానికులు మరమ్మతులు చేపట్టి ప్రమాదాలకు గురవుతుంటారు. అటువంటి సమస్యలు వచ్చినప్పుడు విధిగా విద్యుత్‌శాఖాధికారులకు సమాచారం ఇవ్వాలి. అలాకాకుండా తెలిసిన మరమ్మతులు చేస్తే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుంది. విద్యుత్ వినియోగించడంలో అప్రమత్తంగా లేక పోవడంతో సోంపేట మండలంలోని కర్తలిపాలెం గ్రామంలో ఇంటి గోడలు తడపుతూ విద్యుదాఘాతానికి గురై ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. అలాగే పాత్రకొండ, మామిడిపల్లి గ్రామాల్లో రెండేళ్ల క్రితం వ్యసాయ బోరుబావులు వద్ద ఇద్దరు రైతులు విద్యుత్ షాక్‌తో మృత్యువాత పడ్డారు. ఇలాంటి విషాద ఘటనలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు పాటించాలి.

అధికారులు పరిశీలించాలి



వ్యవసాయ బోరుబావులు వద్దఉన్న విద్యుత్ లైన్లను గ్రామస్థాయి విద్యుత్‌శాఖాధికారులు వర్షాకాలంలో పరిశీలించాలి. సమస్య ఏమైనా ఉంటే వెంటనే బాగు చేయాలి. విద్యుత్ వినియోగంపై రైతులకు సలహాలు, సూచనలు అందజేయాలి.

–దుమ్ము డిల్లీరావు, రైతు, పాలవలస

సమస్య ఉంటే తెలియజేయండి



విద్యుత్ సమస్యలు ఏర్పడితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి. వర్షాకాలంలో విద్యుత్ వినియోగంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి. బోరుబావులు వద్ద ఎటువంటి సమస్యలు ఉన్నా గ్రామస్థాయి విద్యుత్ అధికారులకు తెలియజేయాలి.

–జి.రామారావు, విద్యుత్‌శాఖ ఏఈ, సోంపేట

జ్వరాలపై కదిలిన యంత్రాంగం

సాక్షి ఎఫెక్ట్...

కంచిలి: ఇచ్ఛాపురం నియోజకవర్గవ్యాప్తంగా జ్వరాలు విజృంభించిన వైనంపై 'రోగాల పంజా' శీర్షికతో 'సాక్షి'లో సోమవారం ప్రచురించిన కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. పంచాయతీ, వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది మండల కేంద్రం కంచిలి, బూరగాం గ్రామంలో జ్వరాలకు కారణమైన పరిసరాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టారు. కంచిలిలో బలియాపుట్టుగ కాలనీలను, మిగతా చోట్ల చెత్తనిల్వలను తొలగించారు. బూర గాం గ్రామంలో జ్వరాలు ప్రబలడంతో అక్కడ మురుగు కాలువలు, జనావాస ప్రాంతాల్లో బ్లీచింగ్ జల్లించారు. గ్రామంలోని 660 ఇళ్లకు వెళ్లి రోగాల పరిస్థితిపై కంచిలి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ టి.హరిబాబు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఫీవర్ సర్వే చేశారు. జ్వరాలు ప్రబలకుండా అవగాహన కల్పించారు.

ఈదుపురంలో పారిశుద్ధ్య పనులు

ఇచ్ఛాపురం రూరల్: సాక్షి కథనానికి మండలానికి చెందిన ఉన్నతాధికారులు స్పందించారు. ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో పంచాయతీ కార్యదర్శి నీలాపు శ్రీనివాసరావు పొక్లయినర్ సహాయంతో చెత్తా చెదారాన్ని తొలగించారు. వీధులు, కాలువలను శుభ్రం చేశారు.



కంచిలి: బూరగాంలో మురుగు కాలువలో దోమల నివారణ మందు పిచికారీని పరిశీలిస్తున్న వైద్యాధికారి డాక్టర్ హరిబాబు



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం అంగన్‌వాడీ కేంద్రం వద్ద చెత్తను తొలగిస్తున్న అధికారులు



కంచిలి: బలియాపుట్టుగ కాలనీలో చెత్త నిల్వలను తొలగిస్తున్న స్వీపర్

31 మంది జీడికార్మికులు రక్తదానం

కాశీబుగ్గ: పలాస కాష్యు లేబర్, రైస్ మిల్లర్స్ యూనియన్ కార్యాలయంలో 'ఆ నలుగురు' సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఇందులో 31 మంది జీడి కార్మికుల నుంచిటెక్కలి ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేసిన వారిలో నలుగురు మహిళలు ఉన్నారు. కార్యక్రమంలో డాక్టర్ చింతాడ సుధీర్‌కుమార్, డాక్టర్ చిన్నాంనాయుడు, ఆ నలుగురు ట్రస్ట్ సభ్యులు సానా ఈశ్వరరావు, టెంక తేజేశ్వరరావు, మన్మథరాజు, శివారెడ్డి, దీనబంధు, కాష్యులేబర్ యూనియన్ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి, సభ్యులు రాము భీమారావు, సింహచలం, పాపారావు, గణపతి, కూర్మారావు ఉన్నారు.



రక్తదానం చేస్తున్న దృశ్యం

అన్న క్యాంటీన్ ప్రారంభం

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మండల కేంద్రంలోని కొత్తపేటలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను మంత్రి కె.అచ్చెన్నాయుడు సోమవారం ప్రారంభించారు. రానున్న రోజుల్లో మూడు పూటలా క్యాంటిన్ పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో తహసీల్దార్ కార్యాలయం వద్ద అన్న క్యాంటీన్‌కు శాశ్వత భవనాన్ని నిర్మిస్తామన్నారు. టీడీపీ నాయకులు కె.హరివరప్రసాద్, తర్ర రామక్రిష్ణ ,బోయిన రమేష్, వి.కామేశ్వరరావు పాల్గొన్నారు.



అన్నం వడ్డిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

రెచ్చిపోయిన జేబుదొంగలు!

టెక్కలి: రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం టెక్కలిలో నిర్వహించిన అన్న క్యాంటిన్, బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు జేబులకు చిల్లు పడింది. ఒక వైపు కార్యక్రమం జరుగుతుండగా మరో వైపు కొంత మంది చిల్లర దొంగలు వారి చేతులకు పనిచెప్పారు. కార్యకర్తలతో పాటు ఇతరుల జేబుల్లోంచి నగదును దొంగలించారు. కార్యక్రమం ముగిసిన తరువాత జేబుల్లో డబ్బులు లేకపోవడంతో బాధితులు లబోదిబోమన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



కస్తూరిపాడులో పశువులకు టీకాలు వేస్తున్న సిబ్బంది

కోటబొమ్మాళి: తర్లిపేట, ఊడికిలపాడు, కిష్టుపురం, బలరాంపురం, కస్తూరిపాడు, జర్జంగి గ్రామాల్లో కురుడు పశువైద్యాధికారి ఎల్.కిరణ్‌కుమార్ పశువైద్య శిబిరాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్బరా 787 పశువులకు గాలి కుంటువ్యాధి నివారణా టీకాలు వేసినట్టు చెప్పారు. వెటర్నరీ అసిస్టెంట్లు కె.ముఖుందరావు, ఎస్.శాంతారావు, కోట ధర్మారావు, వి.భానోజీరావు పాల్గొన్నారు.

స్నేహితుడికి ఆర్థిక సహాయం

సంతబొమ్మాళి: మండలంలోని భావనపాడు గ్రామానికి చెందిన బి.సోమేశ్వరరావు బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్నేహితులు, మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1998-99 విద్యాసంవత్సరం పూర్వ విద్యార్థులు అతనికి అండగా నిలవాలని భావించారు. రూ. 45,270 సేకరించారు. ఈ మొత్తాన్ని సోమేశ్వరావుకు సోమవారం అందజేసి ఔదర్యాన్ని చాటుకున్నారు. పూర్వపు విద్యార్థులు వాడరేవు రవికుమార్, బి.బాలరాజు, కె.రవి, అట్టాడ గోపి, చంద్రయ్య పాల్గొన్నారు.



సోమేశ్వరరావుకు సాయాన్ని అందజేస్తున్న స్నేహితులు

జేసీఐ సేవలు అభినందనీయం

ఇచ్ఛాపురం: మున్సిపాలిటి, మండలం పరిధిలో జేసీఐ స్వచ్ఛందసంస్థ నిర్వహిస్తున్న సమాజసేవ అభిందనీయమని జేసీఐ జాతీయ అధ్యక్షుడు గురుదీప్‌సింగ్ షామే అన్నారు. స్థానిక జేసీఐని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని చిదంబరేశ్వరపేట వద్ద జేసీఐ ఆధ్వర్యంలో నిర్మించిన బస్‌షెల్టర్‌ని ప్రారంభించారు. శ్రీసురంగా రాజాక్రీడా మైదానం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం 30 పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. జేసీఐ జోన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు సురేష్, సాయిసుధీర్, స్థానిక కోఆర్డినేటర్ స్వరూప్‌కుమార్, సభ్యులు నవీన్, డిల్లేశ్వరరావు, సంతోష్, జయదేవ్, రాము, పవన్‌కుమార్, మల్లేష్, దివ్య, కావ్య ఉన్నారు.



బస్‌షెల్టర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

కంచరానకు కవితా పురస్కారం ప్రదానం

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం నగరానికి చెందిన రచయిత కంచరాన భుజంగరావుకు పల్లా జాతీయ కవితా పురస్కారం-2024ను ప్రొద్దుటురుకు చెందిన యువ సాహితీ సేవా సంస్థ సోమవారం ప్రదానం చేసింది. భుజంగరావు రచించిన 'నీటి గింజల పంట' (వచన కవితలు)కి అవార్డు దక్కింది. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆచార్య ఎస్.ఈశ్వరరెడ్డి, డాక్టర్ రాధేయ, పి.సి.వేంకటేశ్వరులు, ఏపీ దస్తగిరి, కొమ్మిశెట్టి మోహన్ భుజంగరావును సత్కరించారు.

సంగిడిరాళ్ల పోటీ విజేత ఇమ్మానుయేలు

కాశీబుగ్గ: పలాసలో సోమవారం జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా నిర్వహించిన సంగిడిరాళ్ల పోటీలో మందస మండలం సందూరు గ్రామానికి చెందిన సవలాపురపు ఇమ్మానుయేలు విజేతగా నిలిచిచాడు. 120 కేజీల సంగిడీల విభాగంలో పీఈటీగా పనిచేస్తున్న ఇమ్మానుయేలు సత్తాచాటారు. ఆయన్ని పలాస యాదవ సేవా సమితి సభ్యులు నగదు బహుమతి అందించి సత్కరించారు.



120 కేజీల సంగిడిరాయి ఎత్తుతున్న ఇమ్మానుయేలు



కంచిలి: మండపల్లి సీతయ్య ఫౌండేషన్ ఆశ్రమంలో జరిగిన వేడుకల్లో చిన్నారులు



కంచిలి: రాధాకృష్ణుల విగ్రహాలకు పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, చామంతి దంపతులు



కంచిలి: ఉట్టి సంబరంలో కంచిలి బీసీ వసతి గృహం విద్యార్థులు



టెక్కలి: శ్యామసుందరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



పలాస: బొడ్డపాడు కళాకారుల నృత్యాభినయం



వజ్రపుకొత్తూరు: సూర్యమణిపురంలో జరిగిన వేడుకల్లో చిన్నారులు

ఆ..నందగోకులం..

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఊరూరా అంగరంగ వైభవంగా సోమవారం జరిగాయి. రాధాకృష్ణ ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పాఠశాలలు, వసతి గృహాల్లో కూడా అష్టమి వేడులను నిర్వహించారు. పిల్లలను చిన్ని కృష్ణుడుగా, వెన్న దొంగగా, గోపికలుగా, రాధాకృష్ణులుగా తల్లిదండ్రులు అలంకరించారు. పిల్లలు చేసిన సందడిని చూసి కన్నవారు మురిసిపోయారు. అలాగే గ్రామాల్లో చిన్ని కృష్ణుడుకి ఊయల సేవ, ఉట్టికొట్టే ఉత్సవాలను ఘనంగా చేపట్టారు. ఉట్టికొట్టేందుకు యువకులు, చిన్నారులు పోటీపడ్డారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలుచోట్ల అన్నదానాలు జరిగాయి. ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు భాగస్వాములయ్యారు.

–సాక్షి నెట్‌వర్క్



కంచిలిలో చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన



ఇచ్ఛాపురం: గోపిక వేషధారణలో చిన్నారి..



టెక్కలి: జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారి



వజ్రపుకొత్తూరు రూరల్: వజ్రపుకొత్తూరులో కొలువుదీరిన గోపాలుడు



ఇచ్ఛాపురం రూరల్: గోపికల వేషధారణలో ఎం.తోటూరు చిన్నారులు



సోంపేట: బెంకిలిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



సోంపేటలో కృష్ణాష్టమి వేడుకల్లో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



కవిటి: బొరివంకలో జన్మాష్టమి వేడుకలు



కాశీబుగ్గ: రామక్రిష్టాపురం సత్యసాయి పాఠశాలల్లో విద్యార్థుల సందడి



నందిగాం: కర్లపూడి పోతులూరు రాధాకృష్ణ మందిరంలో హారతి ఇస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం: శివానందగిరిపై కృష్ణాష్టమి పూజలలో పాల్గొన్న భక్తులు